సీఎం జగన్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- పందలపర్రులో గడప గడపకూ మన ప్రభుత్వం


పందలపర్రులో లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. పందలపర్రు గ్రామంలో సర్పంచ్ పులుమంతుల నాగదుర్గ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాలాబత్తుల సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు రామారావు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మూడోరోజు శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు 57 నెలలుగా అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బుక్‌లెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలోనే టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలు గమనించాలని, రానున్న ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కోరారు. పందలపర్రులో రూ.29.23 కోట్ల సంక్షేమ పథకాలు, రూ.3.97 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. పింఛన్లు, ఇళ్లస్థలాలు వంటి స్థానికుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులు వెంటనే కృషిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలశాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, సొసైటీ అధ్యక్షులు శీలంశెట్టి సూర్యనారాయణ, యాళ్ల రామారావు, ఉపసర్పంచ్ పినిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు శ్రీరాములు గంగరాజు, భోగిరెడ్డి వరప్రసాద్, కాలాబత్తుల సూర్యప్రకాష్, మారిశెట్టి రామకృష్ణ, ఊబా సురేష్, పంచాయతీ కార్యదర్శి జి.ప్రసాద్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పందలపర్రు గ్రామంలో ఏడుగురు లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లను ఎమ్మెల్యే అందజేశారు.

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

ఉండ్రాజవరం: ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలు అందుతున్నాయని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు అన్నారు. మండలంలో చివటం, వేలివెన్ను ఉన్నత పాఠశాలల్లో 105 మంది 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శనివారం ట్యాబ్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ డిజిటల్ విధానంలో పాఠ్యాంశాలు మరింత సులభ పద్ధతిలో అర్థమయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలోకి వచ్చిన తర్వాత ప్రతి విద్యార్థికి ఉచిత ట్యాబ్‌ల పంపిణీతో పాటు ఇకపై ఏటా బైజూస్ కంటెంట్‌తో ఆఫ్‌లైన్‌లో పనిచేసేలా చర్యలు చేపట్టారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య, ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరి, వైస్ ఎంపీపీ చెట్టే నవీన్, చివటం సొసైటీ అధ్యక్షుడు కోళారు సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు మల్లిపూడి పాప, మండల జేసీఎస్ కన్వీనర్ కఠారి సిద్ధార్థరాజు, ఎంఈవోలు సక్సేనా రాజు, శారదా జ్యోత్స్న, చివటం పాఠశాల హెచ్ఎం ఏడుకొండలు, వేలివెన్ను హెచ్ఎం ఎం.వెంకటపతిరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పీవీకి భారతరత్న ఎంపికపై హర్షం

నల్లజర్ల: ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని మలుపు తిప్పిన మాజీ ప్రధాని పీవీ నరసింహరావుకు భారతరత్న ప్రకటించడంపై నల్లజర్ల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ తాడిగడప శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. డాక్టరు ఎంఎస్ స్వామినాథన్, చౌదిరి చరణ్‌సింగ్‌లకు భారతరత్నకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం


వెంకటేశ్వరావుకు సాయం అందజేస్తున్న సభ్యులు

నల్లజర్ల: దూబచర్ల గాంధీకాలనీలో గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బోడిగడ్ల వెంకటేశ్వరావు, అదే కాలనీకి చెందిన బోడిగడ్ల బాలయ్యలకు మందుల ఖర్చు నిమిత్తం రూ.4000 చొప్పున ఇద్దరికి మొత్తం రూ.8వేలు శనివారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత మండలశాఖ అధ్యక్షులు ఐడీపీ అప్పారావు, చైర్మన్ భోగవల్లి వెంకటసుబ్బారావు, గుళ్లపూడి వెంకటరత్నం, దావులూరి చిరంజీవి, కూడిపూడి ఉదయ భాస్కరావు, మానూరి నారాయణ, బోడిగడ్ల నాగేంద్రబాబు, నాని, బాలకృష్ణ పాల్గొన్నారు.

నలుగురిపై కేసు

కొవ్వూరు: పొలం అమ్ముతామని చెప్పి సొమ్ములు తీసుకుని అగ్రిమెంటు చేసుకుని మోసగించారని పట్టణానికి చెందిన గర్నిపూడి శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదుపై నలుగురిపై కేసు నమోదు చేసినట్టు హెడ్‌కానిస్టేబుల్ సీహెచ్ బాబురావు తెలిపారు. తన తమ్ముడు మేన్ని చంద్రమోహన్, మరదలు నాగభువన తనకు అర ఎకరం పొలం అమ్ముతామని చెప్పి రూ.4.70లక్షలు సొమ్ము తీసుకున్నారని, రిజిస్ట్రేషన్ చేయడం లేదని చంద్రమోహన్, భువన, నాగర్జున, మహేష్‌లపై శ్రీదేవి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

700 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

దేవరపల్లి: గ్రామ సమీపంలో హైవే వద్ద ముగ్గురు వ్యక్తులు రేషన్ బియ్యం తరలిస్తుండగా శనివారం సాయంత్రం పట్టుకున్నట్టు దేవరపల్లి సివిల్ సప్లయ్ అధికారి ఎం.సత్యనారాయణ తెలిపారు. సుమారు 700 కిలోల బియ్యాన్ని బస్తాలతో తరలిస్తుండగా దాడి చేసి పట్టుకుని గోపాలపురంలోని ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జి వెంకటేశ్వరరావుకు అప్పగించినట్టు సీఎస్‌డీటీ సత్యనారాయణ తెలిపారు. ముగ్గురు వ్యక్తులపై 6ఏ కేసు నమోదు చేసినట్టు ఆయన చెప్పారు.

ఎమ్మెల్యే పరామర్శ

చాగల్లు: గ్రామంలో వైఎస్సార్ సీపీ నాయకుడు ఇంటి వీర్రాజు తండ్రి రామారావు ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు, పార్టీ శ్రేణులు శనివారం పరామర్శించారు.

జనసేన పార్టీకి రాజీనామా

పెరవలి: మండలంలో జనసేన పార్టీ అధ్యక్షుడు నియంతృత్వ పోకడలకు, అనాలోచిత నిర్ణయాలకు విసుగెత్తి పార్టీకి, పదవులకు రాజీనామా చేసిన సంఘటన సంచలనం రేపింది. నల్లాకులవారిపాలెం గ్రామానికి చెందిన జనసేన గ్రామ అధ్యక్షుడు కోపెల్ల వెంకట సీతారామయ్య, మండల పార్టీ కార్యదర్శి బండారు వెంకట పట్టాబి రామయ్య పార్టీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, నిడదవోలు నియోజక వర్గ సమన్వయ కర్త బీవీఎస్ఎన్ ప్రసాద్‌కు రాజీనామా ప్రతులను పంపించినట్టు తెలిపారు.

బీజేపీలో చేరిన జనసేన నాయకుడు

కొవ్వూరు: పట్టణానికి చెందిన జనసేన పార్లమెంటరీ కమిటీ మెంబర్ గండ్రోతు పవన్ సోమరాజు శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. రాజమహేంద్రవరంలో ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొమ్ముల దత్తు పవన్‌కి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జనసేనలో జనబాట నియోజకవర్గ ఇన్‌చార్జి గాను పనిచేశారు.

గుండెపోటుతో వీఆర్వో మృతి

దేవరపల్లి: లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ అధికారి మందపాటి వెంకట్రావు(51) శనివారం ఉదయం గుండెపోటుతో పల్లంట్లలోని స్వగృహంలో మృతి చెందాడు. సుమారు 20 సంవత్సరాలుగా రెవెన్యూ శాఖలో పని చేస్తున్నారు.

కళాశాల అభివృద్ధికి నగదు అందజేత

నిడదవోలు: స్థానిక ఎస్వీఆర్‌కే ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి రోటరీ మిడ్ టౌన్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజె శేఖర్ శనివారం రూ.10 వేలు ప్రిన్సిపాల్ కె.జ్యోతికి అందజేశారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

గోపాలపురం: స్థానిక సచివాలయం-3లో పెద్దగూడెం, బీసీ కాలనీలను కలుపుతూ రూ.30లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు భూమిపూజ నిర్వహించారు. సొసైటీ చైర్మన్ కూసంరామమోహన్‌రెడ్డి, ఆసుపత్రి అభివృద్ధికమిటీ చైర్మన్ ముల్లంగి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పైడి శిరీష, ఉపసర్పంచ్ ముల్లంగి శ్యామ్‌సుందర్‌రెడ్డి, శాప్ డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, నాయకులు ముద్దన మురళీ, వింజమూరి సుబ్బారావు, వింత ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

రక్షణ సేవా సమితి వితరణ

గోపాలపురం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన హుకుంపేట పాస్టర్ చిడిపి సబ్బారావుకు గోపాలపురం రక్షణ సేవా సమితి సభ్యులు శనివారం రూ 6.వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పాస్టర్లు సాలేం, శ్యామ్‌బాబు, రామారావు పాల్గొన్నారు.

పెన్షన్‌దారులకు జీవన ప్రమాణ పత్రాలు

నల్లజర్ల: పెన్షన్‌దారులందరికీ జీవన ప్రమాణ పత్రాలు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్టు రిటైర్డు ఉద్యోగుల సంఘం అసోసియేట్ అధ్యక్షుడు ఎస్ఎం ఆలీసాహెబ్ తెలిపారు. ఆ సంఘం సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగింది. కరువు భత్యం బకాయిలు, పీఆర్‌సీ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మళ్లీ సీఎంగా జగనన్నను గెలుపించుకుందాం

ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తలారి వెంకటరావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి, వైఎస్సార్ సీపీ రాజమండ్రి పార్లమెంటరీ ఇన్‌చార్జి గూడూరి

తాళ్లపూడి: పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ని మళ్లీ గెలిపించుకోవాలని అని కొవ్వూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. మండలంలోని తాళ్లపూడి, గజ్జరం, పోచవరం, అన్నదేవరపేట గ్రామాల్లో నాయకులతో పరిచయ కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రాజమండ్రి పార్లమెంటరీ ఇన్‌చార్జి గూడూరి శ్రీనివాసరావుతో కలిసి తలారి వెంకటరావు ముందుగా నాయకులను పరిచయం చేసుకున్నారు. ఈసందర్భంగా తలారి వెంకటరావు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అందరు కలిసి పని చేసి మళ్లీ జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేయడంతో పాటు తమను గెలిపించాలని అన్నారు. ప్రజల కోసం ముఖ్యమంత్రి 124 సార్లు బటన్ నొక్కారని ప్రజలు కూడా రెండు సార్లు బటన్ నొక్కి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఇద్దరిని గెలిపించాలన్నారు. ప్రతి పక్షాలు చేసే ఆరోపణలను నమ్మవద్దని, ప్రభుత్వం చేసిన మంచిని గుర్తించాలన్నారు. ఈ సమావేశాల్లో మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొలిశెట్టి నాగేశ్వరరావు, నాయకులు సిద్ధంశెట్టి కృష్ణ, పోశిన శ్రీకృష్ణదేవరాయులు, నక్కా చిట్టి బాబు, కొమ్మిరెడ్డి పరశురామారావు, కుంటక్కల కేశనారాయణ, గూడా విజయరాజు తదితరులు పాల్గొన్నారు.

రైళ్ల హాల్టులను పునరుద్ధరించాలని కోరుతూ పాదయాత్ర


పాదయాత్ర చేపట్టిన రైల్వే స్టేషన్ పరిరక్షణ సమితి సభ్యులు

కొవ్వూరు: డివిజన్ కేంద్రమైన కొవ్వూరు రైల్వే స్టేషన్ గతంలో నిలిపే 36 రైళ్ల హాల్టులను పునరుద్ధరించాలని కోరుతూ రైల్వే స్టేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా శనివారం పాదయాత్ర నిర్వహించారు. స్థానిక రైల్వే స్టేషన్ నుంచి రాజమహేంద్రవరం వరకు ఈ యాత్ర సాగింది. రైళ్ల సర్వీసులను ఎత్తివేయడం మూలంగా లక్షలాది మంది ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.ఎత్తేసిన రైళ్ల హాల్టులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్ర జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు సాగి డీఆర్వోకి వినతిపత్రం అందజేశారు. పిల్లలమర్రి మురళీకృష్ణ, కేవీకే రంగారావు, పిక్కి నాగేంద్ర, కొండపల్లి రత్న సాయి, చిలంకుర్తి బాబి, యాళ్ల నాగేశ్వరరావు, చెరుకూరి సాయిరాజు, బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.